



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 18 జూన్ 2025 పేజీలు 11


# సంక్షేమం కొనసాగించాలన్నది తెలంగాణ ప్రభుత్వ సంకల్పం

- ఆర్థిక భారాన్ని లెక్కచేయకుండా పేదల మేలు కోసం ముందడుగు
- చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి
- 805 మంది లబ్ధిదారులకు రూ.8.05 కోట్ల చెక్కుల పంపిణీ
- ఈటల రాజేందర్, చామకూర మల్లారెడ్డి సమక్షంలో పెద్దఎత్తున కార్యక్రమం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూన్,17):** ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లోనూ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీకి సిద్ధంగా లేదని ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్‌పేట్ మండలంలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, తదితర నేతలతో కలిసి లబ్దిదారులకు పండుగ వాతావరణంలో చెక్కులు అందజేశారు.

మొత్తం రూ.8,05,93,380 విలువైన చెక్కులు 805 మందికి పంపిణీ చేయబడినట్లు అధికారులు తెలిపారు. మండలాల వారీగా చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి:



మేడ్చల్ మండలం - 139 మందికి రూ.1,39,16,124
షామీర్‌పేట్ - 71 మందికి రూ.71,08,236
మూడుచింతలపల్లి - 27 మందికి రూ.27,03,132
కీసర - 136 మందికి రూ.1,36,15,776
కాప్రా-జవహార్‌నగర్ - 81 మందికి రూ.81,09,396
ఘట్‌కేసర్ - 131 మందికి రూ.1,31,15,196
మేడ్పల్లి - 220 మందికి రూ.2,20,25,520

ఈ సందర్భంగా చీఫ్ విప్ డా.పట్నం మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా అంకితభావంతో ఉంది. సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయదని" అన్నారు.

కార్యక్రమానికి ముందుగా సాంస్కృతిక సారధి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలను ఆహ్లాదపరిచే పాటలు ప్రదర్శించారు.




ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి,నియోజకవర్గ వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్,జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ కంఠం కృష్ణా రెడ్డి,వివిధ మండలాల తహశీల్దార్ లు,రెవెన్యూ అధికారులు, మున్సిపల్, కార్పొరేషన్ మాజీ మేయర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీల మండలాల అధ్యక్షులు ఆయా పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 17): వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,447 మంది రైతులకు రూ. 384.4 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి ఈ రోజు వరకు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. మిగతా 2లో

## పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 17): పెద్ద చెరువు పై దాదాపు మూడు కిలోమీటర్లు మేరా పాదయాత్రగా పనులన్నీ పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ పెద్ద చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమీక్షించారు. చెరువును మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా పరిశీలించిన ఎమ్మెల్యే అక్కడి సమస్యలను నేరుగా గుర్తించారు. బతుకమ్మ ఘాట్, వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్స్, వాలీబాల్ కోర్ట్, క్రికెట్ గ్రౌండ్, చెరువు అందచందాల కోసం చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. మిగతా 2లో

## గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

★ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 17) : రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాల అమలుతో పాటు, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నారెడ్డి గూడ, ఆరుట్ల గ్రామాలలో రూ. 1.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆరుట్ల గ్రామంలోని ప్రభుత్వ పబ్లిక్ పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. మిగతా 2లో



# స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక.. ఫలితమివ్వని ప్రభుత్వ పథకాలు

- రాష్ట్రవ్యాప్తంగా వినూత్న సంక్షేమ పథకాలు అమలవుతున్నా.. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి చేరని వైనం
- గ్రామస్థాయి మొదలు మండలస్థాయిలో పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధుల లేమితో ప్రభుత్వ పథకాల ప్రచారంపై అంటిముట్టనట్టుగా పార్టీ క్యాడర్
- యేడాదిన్నర కాలంగా ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామపంచాయతి, మండలపరిషత్‌లు
- ప్రభుత్వం వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే సంక్షేమాభివృద్ధిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందంటున్న విశ్లేషకులు




నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 17): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటి పథకాలు, అనేక హామిలను సమర్ధవంతంగా అమలుచేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పాటు పార్టీ క్యాడర్ అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వ పథకాల పట్ల ప్రచారం ప్రజల్లోకి చేరడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతి సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీకాలం పూర్తయి యేడాదిన్నర గడుస్తుండగా ఎంపిటిసి, జడ్‌పిటిసిల పదవీకాలం వచ్చే జూలై నెలతో యేడాది పూర్తవుతుంది. అయినప్పటికి ప్రభుత్వం గ్రామ, మండల స్థాయిలో ఎన్నికలు నిర్వహించాల్సి వుండగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పదేండ్ల అనంతరం ఒకవైపు కొత్తగా అధికారం చేపట్టడంతో పాటు మరోవైపు నిధుల లేమితో స్థానిక ఎన్నికలు జరుపలేకపోయింది. దీంతో గ్రామ, మండలపరిషత్‌లు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ఆరు గ్యారెంటీ పథకాలు షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకచొరవతో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో పట్టించుకొని ప్రజాసమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను పేదలకు చేర్చేలా పార్టీ క్యాడర్‌ను ముందుకు తీసుకెళ్ళాల్సిన ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం ఫలతమివ్వడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులుగా కొనసాగుతున్న పంచాయతి కార్యదర్శులు, మండల అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతిలు, మండలాలకు మొక్కుబడిగా సమయం కేటాయిస్తూ తమ తమ కార్యాలయ విధులకే పరిమితమవుతుండడంతో గ్రామాలలో సమస్యలు తిష్టవేసి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకతకు కారణమవుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. గత యేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీ కాలం పూర్తికాగా, జూలైలో ఎంపిటిసి, జడ్‌పిటిసిల పదవీకాలం పూర్తయినప్పటికి ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణలో తాత్సారం వహిస్తుండడం కూడ ప్రజల్లో ప్రభుత్వ లక్ష్యం నీరుగారడానికి మరో కారణమేనని వారు పేర్కొంటున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు రాష్ట్రంలో కులగణన పూర్తిచేసిన ప్రభుత్వం బీసిలకు 42శాతం రిజర్వేషన్‌ను సైతం అమలుచేసేలా ఆమోదముద్రవేసింది. అదేవిధంగా ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహిళలకు మహాలక్ష్మి, గృహజ్యోతి ద్వారా ఉచిత ఆర్టీసి ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలే కాకుండ రైతులకు రైతు ఆత్మీయభరోసా, రైతుభీమా, పంటలకు మద్ధతుధర, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అనేక హామిలే కాకుండ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం వంటి పథకాలతో సంక్షేమాభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతున్నప్పటికి ప్రజల్లో ఆశించినమేర ప్రచారం జరుగడం లేదని, పార్టీ క్యాడర్ సైతం ఈ విషయంలో అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతిలు, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాప్రతినిధులు కొలువుదీరి కనీసం రాబోవు మూడున్నర యేండ్ల అధికారంలో అమలుచేసే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి బాధ్యతాయుతంగా చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం సఫలం అవుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## సీజన్‌కు ముందే... రైతుకు 'భరోసా'

- జిల్లా వ్యాప్తంగా 1,87,255 మంది రైతులకు లబ్ధి
- రెండు రోజుల్లో రూ.127.79 కోట్లు విడుదల

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జూన్ 17) : ఇచ్చినమాట ప్రకారంగా సీజన్కు ముందే అర్హులైన అన్నదాతకు రైతు భరోసా నిధులను చేరవేసింది రాష్ట్ర ప్రరభుత్వం. ఈ పథకం కింద గత రెండురోజులుగా (మంగళ, బుధ వారాల్లో) రంగారెడ్డి జిల్లా 1,87,255 మంది రైతుల ఖాత్నాల్లోకి రూ. 127.29 కోట్లను జమచేసింది. ఈ నేపథ్యంలో అర్హులైన రైతులకు ఎవ్వరికైనా రైతు భరోసానిధులు అందకపోతే వారి వివరాలను స్థానిక వ్యవసాయ అధికారులకు అందజేయాలని జిల్లా: వ్యవసాయాధికారి జి.నరసింహ్మారావు తెలిపారు. రైతు భరోసా నిధులు రాని రైతులు ప్రధానంగా తమ కొత్త పట్టదారు పాస్ పుస్తకంతో పాటు బ్యాంగ్ అకౌంట్ కు సంబంధించిన వివరాలను స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాయాధికారికి సమర్పించాలని తెలిపారు.

## సరస్వతీమాత అనుగ్రహంతో చిన్నారులందరికి ఉజ్వల భవిష్యత్తు సిద్ధించాలి

- అందుగుల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం
- అంగన్‌వాడీ టీచర్లు, స్థానికులతో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన మాజీ సర్పంచ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 17): సరస్వతీమాత అనుగ్రహంతో చిన్నారులందరికి ఉజ్వళభవిష్యత్తు సిద్ధించాలని అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు ఆకాంక్షించారు. రాష్ట ప్రభుత్వం ఈ యేడాది నుండి ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా నర్సరీ, ఎల్‌కెజీ, యూకేజీలను ప్రవేశపెడుతున్నందున తల్లిదండ్రులంతా తమ చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని కోరారు. ఈ మేరకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమానికి స్థానికులతో కలిసి మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాల తల్లిదండ్రుల ఇబ్బందులు గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కెజీ, యూకెజీ ఆంగ్లమాధ్యమ విద్యను అందుబాటులోకి తెచ్చిందని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిరుమల విజయలక్ష్మి, కాటపాక సైదమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం యాదయ్య, ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**మొదటిపేజీ తరువాయి...** తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు జమ చేయడం జరిగిందని ఆయన వివరించారు.
మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మారుమూల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, డి ఈఈ అబ్బాస్ , ఎంపివో ఉమారాణి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు రాంరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, పాండు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడ్మ నరేందర్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, కావలి శ్రీనివాస్, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షుడు సికిందర్ రెడ్డి, మండల అద్యక్షులు రావుల రాఘువ , ఆరుట్ల పాఠశాల ప్రధానోపాద్యాయులు గిరిధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడు ప్రాణం పోసే దేవుడు

### టిడిపి పోలీట్‌బ్యూరో సభ్యుడు బక్కని



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 17): వైద్యులంటే కనిపించే దేవుళ్లతో సమానమని, పుట్టుక దేవుడి సృష్టయితే ఆపత్కాలంలో ప్రాణాలను రక్షించే ప్రత్యక్ష దైవమమే వైద్యుడని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ మిర్యాల వెంకటరమణను ఆయన సత్కరించారు. ఇటీవలే డాక్టర్ మిర్యాల వెంకటరమణ ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్న నేపథ్యంలో స్థానిక నాయకులతో కలసి ఆయనను ప్రత్యేకంగా అబినందించారు. ఏ వృత్తిలో అయినా ఉత్తమ ప్రతిభ కనబరిచినపుడు వారిని అభినందించి ప్రోత్సహించడం ద్వారా వారు మరింత ఉత్సాహంతో సమాజానికి సేవ చేస్తారని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సొంతం చేసుకుని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు చంద్రయ్య, వీరేందర్ రెడ్డి, ఒగ్గు కిశోర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** చెరువుకు ఆనుకొని ఉన్న వైకుంఠధామాల పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డీ.ఈ. వెంకన్న, ఏఈ తదితర అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, రాజ్ కుమార్, రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మదారి రమేష్, సిద్ధల అంజయ్య, పల్లె జంగయ్య, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలలకు సహకరించాలి: ట్రస్మా విజ్ఞప్తి

## ▸▸ మేడ్చల్ డీఈఓ ఐ.విజయ కుమారిని కలిసిన ట్రస్మా నూతన కమిటీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూన్,17):** బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, పాఠశాల యాజమాన్యాలకు అవసరమైన సహకారం అందించాలంటూ ట్రస్మా నాయకులు జిల్లా విద్యా శాఖాధికారిణి ఐ. విజయ కుమారి ని కోరారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు డీఈఓను సత్కరించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ – “ఇటీవలి కాలంలో ఎలాంటి అనుమతులు లేకుండానే పలు అక్రమ పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి. ఇవి బడ్జెట్ పాఠశాలలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఇటువంటి పాఠశాలల పట్ల అప్రమత్తంగా ఉండేలా అధికారులు అవగాహన కల్పించాలని, అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



డిఇవోకు వినతిపత్రం అందజేస్తున్న ట్రస్మా నేతలు

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## కుల్కచర్ల బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 17):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కుల్కచర్ల బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, బీజేపీ జిల్లా.మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం పరిధిలోని చెల్లాపూర్ లో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని చెప్పడంతో బూత్ అధ్యక్షులు రామకృష్ణ పొలంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, కార్యదర్శి రామచంద్రయ్య, పుటపాటి అంజి పి.చెన్నయ్య, పి.కృష్ణయ్య, సి. వెంకటయ్య, సి.అంజిలయ్య, బి.బాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో అభివృద్ధి పనులకు నాంది

## ▸▸ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్త నిర్వహణపై అవగాహన



నాలాలో పేరుకుపోయిన చెత్తని జేసీబీ సహాయంతో తొగిస్తున్న దృశ్యం

**కీసర,మేజర్ న్యూస్, (జూన్ 17):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా ప్రారంభమయ్యాయి. కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 9వ వార్డు విజయపురి కాలనీలో ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు వేరుగా వేయాలన్న సందేశాన్ని ప్రజలకు వివరించారు. వీధికుక్కల నియంత్రణ కార్యక్రమాన్ని వివరించి, ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేశారు. చెత్త సేకరణలో పాల్గొంటున్న ఆటో డ్రైవర్లకు డబ్బాలు, గ్లౌజులు, యాప్రాన్‌లు పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా 10వ వార్డు హరితపురి కాలనీలో నాలాలోని పూడికలు జేసీబీ సహాయంతో తొలగించి, వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తరలించారు. పరిసరాల పరిశుభ్రతకు ఈ చర్యలు ఎంతగానో దోహదపడనున్నాయని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, పట్టణ ప్రణాళిక ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్

# రాష్ట్ర డిజిపి జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హెూంగార్డ్స్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17):** తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ మంగళవారం వికారాబాద్ ఎస్పీ కార్యాలయానికి ఈ సందర్భంగా ఆయనను జిల్లా హెూమ్ గార్డ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. హెూంగార్లకు హెల్త్ కార్డులు ఇప్పించాలని ఆయనను వారు కోరారు. డీజీపీని కలిసిన వారిలోతెలంగాణ రాష్ట్ర, హెూంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, వికారాబాద్ జిల్లా హెూంగార్డ్స్ అధ్యక్షులు సుధాకర్,దశరథ్, రాములు తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి



చిన్నారులను అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి

**కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 17):** చిన్నారులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు మంగళవారం కోటపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా కొత్తగా వచ్చిన పిల్లలందరికీ అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఆమే చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తల్లులను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ.... రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలందరి ని అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అంగనవాడి పాఠశాలలో సమయపాలన తో పాటు పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి పాటు ఆయాలు పిల్లలు ఉన్నారు.

# ఔటర్ రింగ్ వద్ద లారీ అదుపు తప్పింది..!

## కీసర వద్ద అపాయంలో తప్పిన ప్రమాదం - డ్రైవర్ సురక్షితం



రింగ్ రోడ్డు వద్ద అదుపుతప్పిన లారీ..

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 17):** కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై సోమవారం అర్ధరాత్రి ప్రమాదం అంచులపై ఆగింది. కీసర నుంచి నాగారం ఆర్ఎంసీ రెడ్ మిక్స్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ, ఔటర్ రింగ్ మలుపు వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు తప్పింది. అయితే డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకుండా ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు.ఈ ఘటనపై కీసర సీఐ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... “ఔటర్ రింగ్ రోడ్డుపై నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా భారీ వాహనాలు వేగం నియంత్రణలో ఉండాల్సిన అవసరం ఉంది. వాహనదారుల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడతాం” అని తెలిపారు.



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 17):** షామీర్ పేట్ లోని ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ లో మంగళవారం ఉమ్మడి ఘట్‌కేసర్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, ఎదులాబాద్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు మెంబర్ సామల అమర్, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, నాయకులు వెంకటరెడ్డి, సల్మాన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ప్రజల గోప్యతను హరించారు



- వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు ఎక్కడిది
- పథకం ప్రకారమే 8 కేసులు బనాయించారు
- టికెట్ రాదని యువనాయకుడెలా చెప్పాడు
- బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్టువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 17): షాద్‌నగర్ నియోజకవర్గంలోని సుమారు యాభై వేల మంది ప్రజల వ్యక్తిగత గోప్యతను హరించి గత ఎన్నికల్లో గెలుపొందాలని చూసిన అప్పటి అధికార బీఆర్‌ఎస్ నాయకుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజల , ప్రతి పక్ష నాయకుల సంబాషనలు విన్న నాయకులు చివరకు సాదించింది ఏంటో చెప్పాలన్నారు . తన ఫోన్ ట్యాపింగ్ జరిగింద ని జూబ్లీహిల్స్ పోలీసుల నుండి సమాచారం అందిందని, ఏసిపి గిరి ఆద్వర్యంలో విచారణ జరిగిందన్నారు. 2023 నవంబరు 15 నుండి 30 వరకు సంబందించిన త న ఫోన్ కాల్ డాటా పోలీసుల వద్ద లబించిందన్నారు. అంతకు ముందుగా రెండు నెలల నుండే తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ప్రభుత్వం మారిన తరువాత అధికారి అందుకు సంబందించిన హార్డ్‌డిస్కలను ధ్వంసం చేశాడని పోలీసుల ద్వారా తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన అప్పటి అధికార పార్టీ నాయకులు తనను అనేక విదాలుగా ఇబ్బందులు పెట్టినట్లు తెలిపారు. తనకు సంబందించిన కంపనీలపై, తన అనుచరుల ఇళ్లలో ఇష్టం వచ్చినట్లు సోదాలు చేసి తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. స్థానిక నాయకుల సూచనల మేరకే రాష్ట్ర స్థాయి నాయకులు ఫోన్‌ట్యాపింగ్‌కు తెరలేపి ఉండవచ్చని అనుమాన ం వ్యక్తం చే శారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఉండే రాష్ట్ర స్థాయి నాయకుల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ట్లు తెలుస్తుందన్నారు. సొంత పార్టీ నాయకులనే అనుమానించిన వారు అధికారానికి దూరంగా కాలగర్భంలో కలసిపోయారన్నారు. ఎన్నికల వేల తన తో ఎందరో వ్యాపారస్థులు, జర్నలిస్టులు, మేదావులు, న్యాయవాదులు, ప్రజలు ఫోన్‌లో సంప్రదించి మద్దతు తెలిపారని, వారి మాటలు కూడా ట్యాపింగ్ ద్వారా విని అందరి జీవితాల్లోనికి తొంగిచూశారన్నారు. ఒకవేశ మళ్లీ వారే అధికారంలోనికి వచ్చి ఉంటే తనకు మద్దతు తెలిపిన వారిపై కక్ష్య సాదింపు చర్యలు చేపట్టేవారేనన్నారు. తన ఫోన్ ట్యాప్ చేసి గెలవాలని చూసిన వారు ఓటమి పాలయ్యారని ఇది తనకెంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. తనకు బీజేపి నుండి టికెట్ రాదని యువనాయకుడి బల్లగుద్ది చెప్పినప్పుడే అనుమానం వచ్చిందన్నారు. తనతో పాటు ఎంతో మంది నాయకుల ఫోన్‌లను ట్యాప్ చేసి స్వేచ్ఛను హరించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిస్పక్షపాతంగా వ్యవహరించి ఇందులో బాగస్వాములైన అందరికి శిక్షపడేలా చూడాలన్నారు. విచారణ నీరుగారితే ప్రజలకు బీఆర్ ఎస్, కాంగ్రెస్ మద్య ఒప్పందం కుదిరిందనే అనుమానాలు వచ్చే అవకాశం ఉందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల గోప్యతను హరించడం పట్ల తాను రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు మోహన్ సింగ్, లష్కర్ నాయక్, కొత్తూరు మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మికాంత్ రెడ్డి, శ్యామ్‌సుందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17) : శంషాబాద్ మున్సిపాలిటీ లోని పలు వార్డులో రూ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నూతన బీటీ రోడ్డు పనులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ, భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్



పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఈసందర్భంగా పేర్కొన్నారు.

# రైతు సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- రైతుభరోసా నిధుల విడుదల పట్ల కడ్తాల్‌లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేసిన ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మాముదిరాజ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 17): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మాముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్‌లు అన్నారు. రైతులు, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన గ్యారెంటీ పథకాలు, హామిలను పకడ్భందీగా అమలుచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు వానాకాలం పంటల సాగుకు పంటల పెట్టుబడి సాయం కింద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు 6వేల రూపాయల చొప్పున నిధులు విడుదల చేయడంపై మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సి.ఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మాముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్‌లు, కాంగ్రెస్ నాయకులు హాజరై ముఖ్యమంతిర చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసదర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్పతినాయక్, శ్రీనివాస్‌రెడ్డి, హనుమనాయక్, బిక్యనాయక్, బిచ్చునాయక్, వెంకటేష్, రామకృష్ణ , శంకర్, శ్రీను, సత్యం, మల్లేష్, షాబుద్ధిన్, మల్లయ్య, జగన్, రామ్‌చందర్, యాదయ్య, జాహంగీర్ అలీ, రాము, భానుకిరణ్, రాజేందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా దరఖాస్తుకు
# ఈనెల 18 తుదిగడువు

– మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 17): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న రైతుభరోసా పథకానికి ఈనెల 5లోగా కొత్తగా పట్టదారు పాసుబుక్కులు పొందిన రైతులంతా దరకాస్తు చేసుకోవాలని మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి డి.అరుణకుమారి తెలిపారు. మండలంలోని 7 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలో కొత్తగా పట్టదారు పాసుబుక్కులు పొందిన రైతుభరోసా పథకానికి 546మంది రైతులు అర్హులుగా వున్నట్లు ఆమె తెలిపారు. ఈమేరకు మంగళవారం ఏ.ఓ అరుణకుమారి రైతుభరోసాకు దరకాస్తు వివరాలు వెల్లడిస్తూ ఈ పథకానికి దరకాస్తు చేసుకునే రైతులు దరకాస్తు ఫారంతో పాటు తమ పట్టాదారు పాస్‌బుక్కు జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్కు జిరాక్స్ ప్రతులను ఈనెల 18లోగా ఆయా క్లస్టర్లకు చెందిన వ్యవసాయ విస్థరణాధికారులకు అందజేయాలని, గతంలో రైతుభరోసాకు దరకాస్తు చేసుకున్నవారు కొత్తగా దరకాస్తు చేసుకోవాల్సిన పనిలేదని ఏఓ అరుణకుమారి వివరించారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగ ం చేసుకోవాలని ఆమె కోరారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వైసీపీ శమంత ప్రభాకర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 17): రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం నేదునూరు, మన్నెగూడ గ్రామాలలో కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగామలగల మహేందర్, ఉపాధ్యక్షులు ఆదిరాల సుధాకర్,గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యండి సోహైల్ బేగ్,కుక్క మహేష్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ బైకం లోకేష్ యాదవ్, మాన్యగూడ గ్రామ యూత్‌వరికుప్పల శివకుమార్,వైస్ ప్రెసిడెంట్ ఎగిరిశెట్టి గణేష్, వరికుప్పల శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి వలిగే చింటూ, భానువత్ ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ వరికుప్పల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శామంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండలం కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి,ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి బాబు, ఏ శంకర్,యండి అజారుద్దీన్,ఎన్ శ్రీరాములు, శివాని రాజు, యండి అమ్రోజ్, ఏ పాండు,బి శంకర్, ఏ మహేందర్, ఏ శ్రీను,కుక్క ప్రకాష్,సాటు జంగిలి,కుక్క రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 17): కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి శివ (32) కనిపించుకుండా పోవడంపై కుటుంబసభ్యులు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మామిడి అంజయ్యగౌడ్–అనసూయ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందులో పెద్ద కుమారుడు శివ షాద్‌నగర్ సివిఆర్ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. శివకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. గత కొంతకాలంగా శివ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మనస్థాపానికి గుర్తై ఈ నెల 12న ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయినట్లు తెలిపారు. శివ ఆచూకి కోసం బంధువులు, పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా కనిపించకపోవడంపై అతని తల్లి మామిడి అనసూయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు.

# బ్రెడ్ ప్యాకెట్లో పురుగు...

- ఈగలు వాలుతున్న కేక్స్
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు










**ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 17):** మండల కేంద్రంలోని న్యూ బెంగలూరు అయ్యంగార్ బేకరీ నిర్వాహకులు అజాగ్రత్తతో పాటు అపరిశుభ్రమైన తినుబండారాలను ప్రజలకు విక్రయిస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఓ వ్యక్తి బ్రెడ్ ప్యాకెట్ ను కొనబోగా బ్రెడ్ ప్యాకెట్లో పురుగు ఉండడంతో ఇదేంటని బేకరీ నిర్వాహకులను ప్రశ్నించారు. మార్చి ఇంకొకటి ఇస్తానని నిర్లక్ష్యంపు సమాధానం చెప్పాడు. బేకరీలో కూల్ కేక్స్ ఇతర తిను బండారాలలో ఈగలు వాలి ఉండడం చూసి ఆ వ్యక్తి వెనుదిరిగి వెళ్ళాడు. గతంలో కూడా ఈ బేకరీలో కేక్స్ ఇతర తినుబండారాలలో వాడే కాలం చెల్లిన రంగులు, పిండి పదార్థాలు ఉండడంతో అధికారులు బేకరీ ని సీజ్ చేసి నిర్వాహకుడి పై కేసు నమోదు చేశారు. అయినా నిర్వాహకుల తీరు మారకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి బేకరీలపై తనిఖీలు చేపట్టి సురక్షిత తినుబండారాలను ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కానీ వాటి వైపు కన్నెత్తి చూడక పోవడంతో అధికారులపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి బేకరీలపై నిఘా ఉంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మా భూమిలో ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం చేశారు

- పరిహారం ఇవ్వండి కలెక్టర్‌కు రైతు ఫిర్యాదు
- విచారణ జరిపిన అధికారులు



**పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 17):** మాభూమిలో ప్రభుత్వ పాఠశాలల నిర్మాణం చేపట్టారు. అందుకు మాకు పరిహారం ఇవ్వండని నెల్లిగడ్డతండాకు చెందిన మూడవత్ రమేష్ గతనెలలో కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం అధికారులు విచారణ జరిపారు. పెద్దేముల్ మండలం కొండాపూర్ పాఠశాల నిర్మాణ స్థలంపై విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో రతన్ సింగ్, సీడీపీవో శ్రీలక్ష్మి మంగళవారం కొండాపూర్ పాఠశాలకు వెళ్లి గ్రామస్థులు, బాదితరైతును పిలిపించి విచారణ జరిపారు. అధికారుల విచారణలో పాఠశాల 1999లో, అంగన్వాడి భవనం 2010లో నిర్మించినట్లు గుర్తించారు. అప్పట్లో రమేష్ తల్లితండ్రులు పాఠశాల భవన నిర్మాణానికి భూమిని దానంగా ఇచ్చారని తేలింది. అందుకు గాను పాఠశాల భవన నిర్మాణ కాంట్రాక్ట్ పనులు కూడా రమేష్ సోదరుడికే అప్పగించడంతో ఆయనే పాఠశాల నిర్మాణం చేసినట్లు తేలింది. ప్రస్థుతం రమేష్ తల్లితండ్రులు చనిపోయి ఉన్నందున 2008లో ఆర్వోఆర్‌లో భూమి అతడి పేరుపై నమోదైంది. దీంతో అతడు పాఠశాల నిర్మించిన భూమి తమదని, తమకు పరిహారం కావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఆభూమి దానం చేశారని గ్రామస్థులు పేర్కొనడంతో కేవలం రెండుగుంటలు మాత్రమే ఇచ్చారని, కాని అధికారులు అందులో పాఠశాల, అంగన్వాడి భవనం, ఓవర్హెడ్‌యంకు, వాటిచుట్టూ ప్రహరీ నిర్మించారని బాధిత రైతు పేర్కొంటున్నారు. గ్రామస్థులతో విచారణ జరిపిన అధికారులు నివేధికను కలెక్టర్కు దజేస్తామని చెప్పారు.

# నలుగురితో పనులు చేయిస్తే ఫ్లైఓవర్ ఎప్పుడు పూర్తవుతుంది

- కొండాపూర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం నత్త నడకన సాగడం పై మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ ఆగ్రహం...
- వేలాది మంది మహిళలతో జాతీయ రహదారిని దిగ్బంధిస్తానని హెచ్చరిక..



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 17): కాంట్రాక్టర్ అలసత్వం అధికారుల నిర్లక్ష్యంతో కొండాపూర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఘట్‌కేసర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొండాపూర్ రైల్వే గేటు కారణంగా రాకపోకలు సాగించే ప్రయాణికుల ఇక్కట్లను 18 ఏళ్ల క్రితమే అప్పటి ఢిల్లీ పెద్దలను అనేకమార్లు కలిసి సమస్యను వివరించి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. అనేక కారణాలతో అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణాన్ని పూర్తి చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. గత కాంట్రాక్టర్ చేతులెత్తయగా పనులను పూర్తి చేసేందుకు ముందుకు వచ్చిన ప్రస్తుత కాంట్రాక్టర్ ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్నట్లుగా పనులను సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తొచ్చినప్పుడల్లా కేవలం నలుగురితో పనులు చేయిస్తున్నారని ఇలా అయితే ఎన్ని ఏళ్లకు పూర్తవుతోందని ప్రశ్నించారు. ఒప్పంద కాలము ముగిసినప్పటికీ పనులను నత్త నడకన సాగించడం సరికాదన్నారు. సాకులు చూపుతూ నిర్మాణం పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు బైపాస్ మీదుగా వెళుతుండడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సు దిగి పట్టణంలో వచ్చేందుకు, బస్సుల కోసం బైపాస్ రోడ్డు వరకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు సరైన న్యాయం చేయాలని, నిర్మాణంలో జాప్యం వహిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించి మరొక కాంట్రాక్టర్ తో పనులను పూర్తి చేయించాలని ఆయన కోరారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయని పక్షంలో వేలాది మంది మహిళలతో జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని యాదగిరి యాదవ్ హెచ్చరించారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 17): మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చిన్న బావి జైపాల్ 32 సంవత్సరాలలు ఈ నెల 15నా చేపల వేటకు వెళ్ళాడు తిరిగి సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడం తో చెరువు దగ్గరకు కుటుంబ సభ్యులు వెళ్లి చూడడంతో ఒడ్డు పైన బట్టలు కనిపించాయి. కానీ భర్త కనిపించలేదని తెలిపింది. భార్య చిన్న బాయి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని చెరువులో గాలించగా చిన్న బావి జైపాల్ మృతి దేహం కనిపించిందని ఎస్సై రవి గౌడ్ తెలిపారు. మృతి చెందిన జైపాల్ కు ఇద్దరు కూతుర్లు ఉన్నారాని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది పురుగు మందు తాగి వ్యక్తి మృతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 17): మండలం గోకపస్లబాద్ గ్రామానికి చెందిన గొల్ల మల్లప్ప వయస్సు 55 సంవత్సరాలు తన చెల్లెలు అనంతమ్మ తన యొక్క పట్టా భూమి ని 25 గుంటలు తెలియకుండా పట్టా చేసుకోవడంతో అప్పటినుండి జీవితంపై విరక్తి చెంది త్రాగుటకు అలవాటు పడి నిన్న సాయంత్రం పొలం దగ్గర త్రాగిన మత్తులో పురుగుల మందు తాగి అక్కడే పడిపోగా కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడని ఎస్సై రవి గౌడ్ తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

## మరొకరికి తీవ్ర గాయాలు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి


మృతి చెందిన శివకుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 17): రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్‌లో జరిగింది. ఎస్ఐ జీవి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు...హైదరాబాద్ కు చెందిన శివకుమార్ కోస్గికి వచ్చేందుకు యంజీబీఎస్ బస్టాండ్ లో బస్సులు లేక పోవడంతో సోమవారం రాత్రి పరిగి బస్సు ఎక్కాడు. పరిగికి చేరుకున్న ఆయన రావుల్ పల్లికి వెళ్తున్న టీఎస్ 34 జీ 8021 నెంబర్ గల కారు డ్రైవర్ కు లిఫ్ట్ అడిగి కొడంగల్ వరకు వస్తానని బయలుదేరాడు. శివకుమార్ తో పాటు మరో గుర్తు తెలియని వ్యక్తి కొడంగల్ కు వస్తున్నాడు. ఈ క్రమంలో కొడంగల్ పట్టణ శివారులోని దాల్ మిల్ దగ్గర కొడంగల్ వైపు వెళ్తున్న లారీని కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో శివకుమార్ అక్కడిక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుడు శివ కుమార్ మామ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే కొడంగల్ పోలీస్ స్టేషన్ లో 8712670046 నెం.కు సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

# జిల్లేడులో ఘనంగా రెవెన్యూ సదస్సు

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:17): జిల్లేడు గ్రామంలో మంగళ వారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో రైతుల కు స్థానిక తహసీల్దార్ జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులు ఏమైనా ఇబ్బందులు పడుతున్నారో వారు దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే స్పందించి పరిష్కరిస్తామని జగదీశ్వర్ తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని రైతుల దగ్గర కు వెళ్ళిన అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాల నే ఉద్దేశంతో ఈ రెవెన్యూ సదస్సు నిర్వహించా ల నే ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా పాలనా యంత్రాంగం ధరణి తో రైతులు ఎన్నోయిబ్బందులు పడ్డారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి నీ పాతాళ లోకంలో కలిపి. ప్రస్తుతం భూ భారతి చట్టం తీసుకొచ్చారని ఆయన తెలిపారు. ఈ సదస్సుల వల్ల ఆయా గ్రామాల కు వెళ్లి అధికారులు స్పందించి వెంటనే పనులు పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు.%ఱ%. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు అర్ ఐ శ్రీనివాస్ రెడ్డి. బెక్కము శశిధర్. ఏళ్ళేశ్వర్. రమేశ్. ఎం. సత్తయ్య. ఏ. బాలయ్య. శేకర్. కృష్ణయ్య. మహేశ్. జంగయ్య. రెవెన్యూ అధికారులు. గ్రామ రైతులు పాల్గొన్నారు.

### జిల్లెల్ గూడలో టీబీ ముక్తాభారత్ అభియోగ కార్యక్రమం





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 17): ప్రధానమంత్రి టి బీ ముక్త భారత్ అభియోగ కార్యక్రమాన్ని జిల్లెల్ గూడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ పాపారావు ఆధ్వర్యంలో మీర్ పేట్ జిల్లెల్ గూడ 40వ డివిజన్ బస్తీ దావఖానాలో ప్రధానమంత్రి టి బీ ముక్తభారత్ అభియోగ కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ... ఊపిరితిత్తుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా వైద్య సలహాలు తిసుకొవాలిని పేర్కొన్నారు. వైద్యుల సలహాలతో ప్రతి ఒక్కరికి టీబీ వ్యాధులు ప్రభావం చెందవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### తుమ్మల పల్లిలో ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:17): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లు ఎలా జరుగుతున్నాయో మంగళ వారం నాడు స్థానిక ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇళ్లు మంజూరు ఐ నవారు తొందరలోనే నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ హర్షద్. గొల్ల బాలయ్య. పంచాయతీ కార్యదర్శి సౌజన్య. లబ్ధదారులు పాల్గొన్నారు.

### ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 17)ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయించారు.మంగళవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో ని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయము 16వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతినగర్ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలోని ఆంజనేయ స్వామి దర్శనం చేసుకోవడం వలన మనసుకు ప్రశాంతత మానసిక ఒత్తిడి తగ్గుతుందని వ్యాఖ్యానించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సంతోషి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు షాపురం టింకు రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షో రక్షితి రక్షిత

### విద్యుత్ అధికారులు జర దెకో...!





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:17): జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని రోడ్ల కిరువైపులా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా తీసుకుని రోడ్ల ఇరువైపులా చెట్లను నాటారు. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మిది గడ్డ బాబు రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి మొక్కలను రంగారెడ్డి జిల్లా శంషాబాద్ నుండి తెచ్చి ఎంతొ ఇబ్బంది పడితెచ్చిన చెట్లను నరకడం ఎంతొ బాధకలిగిస్తుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల కు ఎన్నో సార్లు చెప్పినా వినకుండా చెట్లను నరకడం బావ్యంకాధని ఆయన అన్నారు. నేను అప్పట్లో సర్పంచ్ గా ఉన్న సమయం లో ట్రాక్టర్ తో నీళ్ళు పోసి చెట్లను పెంచామని ఆయన తెలిపారు %ఱ% ఈ రోడ్ల ఇరువైపులా చెట్లను నాటడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల కర్చును బరిస్తు ఈ చెట్లను నాట రని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎక్కడ కూడా చెట్లను నరక వద్దని ఆయన తెలిపారు.

# ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

### -ముడిమ్యాల సొసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 17) : ప్రజలకు సేవ చేయడమే లక్ష్య మని ముడి మ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంచి నీటి సమస్యల ఉందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురావడంతో మంచి మనస్సుతో స్పందించి రూ. 2లక్షలతో బోరు మోటర్ వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. మంగళవారం గ్రామ పెద్దలు బోర్ మోటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడు ముందుటానని, ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద గొల్ల పాండు, మాజీ సర్పంచులు అనూషసత్తయ్యగౌడ్, రాములుగౌడ్, గ్రామస్తులు సయ్యద్ గాయాస్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, అజీమ్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబుద్దులతో పాటు పౌష్టికాహారం

#### -చేవెళ్ల సొసైటీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 17) : అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యాబుద్దులతో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని చేవెళ్ల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నా రులతో అక్షరాభ్యాసం చేయించి అక్షరాలు దిద్దించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అవసరమైన ఆటపాటలు, విద్యాతోపాటు పోషకాహారం అందిస్తుందన్నారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఆటవస్తువులు, భవనంలో చిన్న చిన్న రిపేర్లు ఉన్నా యని అంగన్ వాడీ టీచర్ ఉమారాణి సొసైటీ చైర్మెన్ దృష్టికి తీసుకువచ్చారు. సొసైటీ చైర్మెన్ స్పందించి చిన్నారులకు ఆటవస్తువులు, భవనం రిపేర్ పనులను చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు ఉన్నారు.

### తీన్మార్ మల్లన్నను కలిసిన బీసీ నాయకులు భీమాగోని మహేష్ గౌడ్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 17) : స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భీమాగోని మహేష్ గౌడ్ అన్నారు. మంగళవారం శాసనమండలి సభ్యులు, క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నను బీసీ సంఘం నాయకులు మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పల్ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్నకు గ్రామలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్టంలో బీసీలు అందరు ఏకం అయి రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని, బీసిలు ఓట్లు బీసీలే వేసుకుంటే తప్ప అధికారంలోకి రారని అన్నారు.ఆధిపత్య కులాలు ఓట్లు బీసిలకు అవసరం లేదని హెచ్చరించారు.75 ఏళ్లలో బీసిలను విద్య, ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో బీసీలను అణిచివేశారని తెలిపారు.

# షేక్ జహంగీర్‌ను సన్మానించిన ఘనాటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 17):జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ నుమర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించిన సామాజిక సంఘ కర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్ నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని ఘనాటే రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్ పాల్గొన్నారు.



# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## కార్మిక హక్కులపై దాడిని తిప్పికొట్టండి - కార్మిక సంఘాల పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 17):**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల ప్రతినిధులు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎమ్‌ఎస్, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఏజెయుటీయూసీ వంటి ప్రముఖ కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

**లేబర్ కోడ్లు అంటే ఏమిటి?**
కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను విలీనం చేసి నాలుగు కొత్త లేబర్ కోడ్లను ప్రవేశపెట్టింది. వీటిలో జీతాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత%-%ఆరోగ్య కోడ్, సామాజిక భద్రత కోడ్ ఉన్నాయి. ఇవి కార్మికుల భద్రతను కాదు, పెట్టుబడిదారులకు మేలు చేసేలా రూపొందించబడ్డాయని నేతలు ఆరోపిస్తున్నారు.
కార్మికుల వాదన ఏమిటి?

**ఈ కోడ్ల వల్ల:**
- రెగ్యులర్ ఉద్యోగ భద్రత తగ్గిపోతుంది.
- యాజమాన్యాలకు అనుమతి లేకుండానే ఉద్యోగులను తొలగించే అధికారం లభిస్తుంది.
- పని గంటలు పెరిగిపోతాయి.
- మహిళలతో రాత్రి పూట పని చేయించడాన్ని చట్టబద్ధం చేశారు.
- కార్మిక శాఖను మధ్యవర్తిత్వ విభాగంగా మార్చి, ట్రేడ్ యూనియన్ల పాత్రను అణచివేస్తున్నారు.

ఇవన్నీ కార్మిక హక్కులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాడులేనని నేతలు అభిప్రాయపడ్డారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు నిస్తున్న కార్మిక సంఘాల నేతలు

**ప్రాంతీయ పరిస్థితులు**
జమ్మూ కాశ్మీర్‌లో 420 యూనియన్లను రద్దు చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో 8 గంటల పని సమయాన్ని 10 గంటలకు పెంచడం, కర్ణాటకలో కోడ్ల అమలు ప్రారంభయివి అంతా కార్మిక వ్యతిరేక చర్యలుగా అభివర్ణించారు.

**సమ్మెకు మద్దతుగా..** దేశ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ సమ్మెకు మద్దతుగా నిలవాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. మే 20న జరగాల్సిన సమ్మె, పహల్గాం ఘటనల నేపథ్యంలో వాయిదా పడగా, ఇప్పుడు జూలై 9న నిర్దేశిత సమ్మెను మరింత బలంగా నిర్వహించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతో కీలకమని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ సంఘీభావం ప్రకటించాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు శంకర్ రావు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఏ. అశోక్, కార్యదర్శి జె. చంద్రశేఖర్, టీయూసీఐ నేత ప్రవీణ్, ఐఎఫ్‌టీయూ నాయకులు శివబాబు, స్వామి, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, పి. గణేష్, జి. శ్రీనివాసులు, ఎన్. శ్రీనివాస్, ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టడీ సర్కిల్ ఫర్ ఎస్టీ

**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17)**ః
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, మరియు ఇంటర్వ్యూ)-2026 కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్ లో గల గిరిజన ఎంఖి స్టడీ సర్కిల్ లో రెసిడెన్సియల్ పద్ధతిలో ఇంటిగ్రెటెడ్ గైడెన్స్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖచే యుపిఎస్సి నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు -2026 కొరకు వికారాబాద్ జిల్లాలోని ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్ర నగర్ లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్సియల్ పద్ధతిలో ఇంటిగ్రెటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన వికారాబాద్ జిల్లాలోని అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవని తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్, వ్రాత పరీక్ష (డిస్క్రిప్టివ్ ), అప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలు మించరాదని, అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లాగిన్ అయ్యి జూన్ 14 నుండి జూలై 04 వరకు ఆన్ లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ అప్లికేషన్ మరియు సూచనలు http://studycircle.cgg.gov.in వెబ్ సైట్‌లో అందుబాటులో కలవని మరిన్ని వివరాలకు ఫోన్ 6281766534 నెంబర్‌ను అన్ని పని దినములలో ఉ:10:30 నుండి సా:5:00 గంటల లోపు సంప్రదించగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు.


కమలాకర్ రెడ్డి

# హెచ్‌ఎండీఏ నిధులతో నాగారం బీఎమ్మార్ కాలనీలో రూ.9.90 కోట్ల బాక్స్ డ్రైనేజీ

- ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలన
- అభివృద్ధిలో బీజేపీ నేతల కృషి

**కీసర,మేజర్ న్యూస్ (జూన్,17):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బీఎమ్మార్ కాలనీలో మురుగు నీటి సమస్యల నివారణకు హెచ్‌ఎండీఏ నుండి రూ.9 కోట్లు 90 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి అనుమతి లభించింది. ప్రాజెక్టు సాధనలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధాన పాత్ర వహించారు. మంగళవారం ఎంపీ ఈటల రాజేందర్ మున్సిపల్‌లో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. అధికారులతో చర్చించి ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,మేడ్చల్ రూరల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాయకులు అన్నం రాజు సురేష్, నక్క కిషోర్,రామక్కపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పనుల ప్రాజెక్ట్‌పై పరిశీలిస్తున్న ఎంపీ ఈటల

ఇప్పటికే కాలనీలో ఎదురవుతున్న నీటి నిలిచే సమస్యలకు ఈ డ్రైనేజీ నిర్మాణం శాశ్వత పరిష్కారమవుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో 348 దరఖాస్తులు

## కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16): కొడంగల్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 348 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 348 దరఖాస్తులు రాగా..అందులో అధికంగా కొడంగల్ లో 67, పర్సాపూర్ లో 66, చిట్లపల్లిలో 49 దరఖాస్తులు వచ్చాయన్నారు. మిస్సింగ్ సర్వేనెంబర్లు, నోషనల్ ఖాతా (హౌసింగ్ సైట్స్) పట్టా మార్పు, విస్తీర్ణంలో సవ రణలు, పీవోబీ (ప్రోహిబిటెడ్ జాబితా నుంచి) తొలగింపు, పెండింగ్ సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, పేర్ల మార్పు, చిరునామా, కులం సవరణలు, /ఈ, ఓఆర్సీలపై దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆగస్టు 14వ తేదీ లోపు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోనివారు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, లేదంటే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

## మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్ పెట్, మేజర్‌న్యూస్ (జూన్ 17):** ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ 8లక్షల 65 వేల ఐదు వందల రూపాయలు చెక్కులను 13 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వర్తిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సురేందర్, బాల్ రెడ్డి, మహంత్ స్వామి, కృష్ణ ,ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కోల్కుంద అంగన్వాడీలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస వేడుక...

మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 17):మోమిన్ పేట్ మండలం కొత్త కోల్కుంద అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నాడు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ టీచర్ ఏ. గొంగమ్మ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొనగా పాఠశాల టీచర్ అమ్రీన్ జాఫర్ హాజరయ్యారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీ మాత చిత్ర పటానికి పూజలు నిర్వహించి చిన్నారుల తల్లుల సమక్షంలో సంప్రదాయ రీతిలో పలక బలపం చేత పట్టించి పిల్లలకు అక్షర శ్రీకారం గావించారు. ఈ కార్యక్రమంలో తల్లులు మొబీనా,గొల్ల జ్యోతి, శిరీష, శ్రీలత, బండారి సరళ,శోభ లతో పాటు ఆశా వర్కర్ శారద లు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# రాష్ట్రంలో సైబర్ నేరాలు ఘననీయంగా తగ్గుతున్నాయి

## ▸▸ రాష్ట్ర డీజీపీ జితేందర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జూన్ 17)ః** తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాలుగణ నీయంగా తగ్గుతున్నాయని ఇతర రాష్ట్రాలతోపోలిస్తే మన రాష్ట్రంలో నేరాల నియంత్రణలోమెరుగైన ఫలితాలు వస్తున్నాయని రాష్ట్ర డీజీపీజితేందర్ తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలనిర్వహణ, సైబర్ నేరాల నియంత్రణ, నకిలీ విత్తనాలకట్టడి, నార్కోటిక్స్ నియంత్రణ వంటి అంశాలపై సమీక్ష చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర డీజీపీజితేందర్ మంగళ వారం వికారాబాద్ జిల్లా పోలీస్కార్యాలయా న్ని సందర్శించారు. అనంతరం స్థానికపోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా డీజీపీజితేందర్ మాట్లాడుతూ, నార్కోటిక్స్ నియంత్రణలో తెలంగా ణకు దేశంలో అగ్రస్థానమని గంజాయి ఉత్పత్తి తెలంగాణలో జరగడం లేదని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రం మీదుగా గంజాయి తరలింపు జరుగుతోందని దీనిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. నకిలీ విత్తనాలకట్టడికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక నిఘా బృందాలనుఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర డీజీపీ జితేందర్

ప్రమాదాలనుతగ్గించేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టిందని,వికారాబాద్ జిల్లాలో 60 ప్రమాదాల పాయింట్లనుగుర్తించినట్లు డీజీపీ పేర్కొన్నారు. ప్రజలు 100డయలు సమర్థవంతంగా వినియో గించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీ సత్యనారాయణ, డిఐజీ తప్సిర్ ఇక్బాల్,ఎస్పీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు.


డిజిపి జితేంతర్‌కు స్వాతగతం పలుకుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,డాక్టర్ జితేందర్ (ఐపిఎస్)కు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఎస్పి నారాయణరెడ్డి ఉన్నారు. **వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 17)ః**

# అర్హత కలిగి అంగవైకల్యం ఉన్న ప్రతి ఒక్కరికి రెండు మాసాల్లోగా ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి...

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 17):** అంగవైకల్యానికి సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు మాసాల్లోపు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో సదరం/యుడిఐడి శిబిరాల నిర్వహణపై డిఆర్డిఓ, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జిల్లాలో అంగవైకల్యంతో కూడిన ప్రతి ఒక్కరికి సదరం, యుడిఐడి శిబిరాల ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వెయిటింగ్ జాబితాలో వివిధ వైకల్యాలతో కూడిన 689 అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు వీలుగా అధిక శిబిరాలను ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్యాంపులకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంచంద్రయ్య, కొడంగల్, వికారాబాద్ వైద్య కళాశాలల ప్రిన్సిపల్ పద్మ, మల్లికార్జున్, డీపీఎం నర్సింలు, ఏపిఎం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం...

## మహాలింగాపురం రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే యాదయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూన్ 17)....... భూభారతి చట్టం ద్వారా రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధరణి ద్వారా గతంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజలకు ఇబ్బందుల నుండి పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి రద్దుచేసి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఏడాదికి రూపాయిలు 12000 ఇస్తూ రైతులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం మహిళల అభివృద్ధి గురించి ఆలోచించలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తాసిల్దార్ సురేందర్, ఆర్ఐ సుప్రియ, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, లింగారెడ్డి, చంద్రయ్య మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 17):** శాశ్వత భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు గ్రామాలలో కొనసాగుతున్నాయి. మంగళవారం మండలంలోని నేదునూరు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ గోపాల్ భూభారతి రెవెన్యూ సదస్సులో అక్బర్జా రెవిన్యూ రైతుల నుండి విరాసత్, విస్తీర్ణం, మిస్సింగ్ ,పాసుబుక్ ల సమస్యల మీద దరఖాస్తులు అందించారు. అదేవిదంగా నేడు ఆలీఖాన్ పల్లి రైతులు పాల్గొనాలని, 19 న నేదునూరు గ్రామ రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల కోఆర్డినేటర్ ఎండి. అఫ్జల్ బేగ్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ ధరణి విజయ్, మార్కెట్ డైరెక్టర్ పుష్ప దర్శన్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి. బాబు,గడిగె రాములు, కే మహేష్, ఏ పాండు, ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, రైతులు దుద్దు కృష్ణ ,సాకలి బిక్షపతి, యాదగిరి రెడ్డి,బి.గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పదకాల అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 17) శంషాబాద్ మున్సిపాలిటీ లోని 25 వార్డులో రూ 11 కోట్లతో సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులకు శకుస్థాపన, ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహమద్ నగర్, మొయిన్మొహల్లా, ఖాజాగూడ 7వ వార్డు మునిసిపాలిటీలో, రోడ్డు డ్రైనేజీ లైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అజారుద్దీన్ కంటెస్టెడ్ కౌన్సిలర్. ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సయ్యద్ రఫియుద్దీన్ ఖాద్రీ, మాజీ కౌన్సిలర్లు అలీ సోదరుడు వహీద్ బేగ్ సాహెబ్, మొహమ్మద్ అజర్ సోదరుడు, మొహమ్మద్ ఖలీద్, షేకర్ సోదరుడు, మొహమ్మద్ జావేదుద్దీన్ రఫియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... పేద ప్రజల జీవితంలో ఆదరణ, భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.

# ఒక మార్పు జల్‌పల్లి అభివృద్ధికి మలుపు

▶▶ 100 రోజుల ప్రణాళికలో భాగంగా డ్వాక్రా మహిళలకు తడి, పొడి చెత్త పై అవగాహన ▶▶ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 17):మనమంతా మారి మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, జల్ పల్లి అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా, ఒక మార్పు జల్ పల్లి అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మంగళవారం 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి శ్రీరామ కాలనీ లోని డ్వాక్రా మహిళలకు తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త గురించి మహిళా సంఘ సభ్యులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటించడంలో మహిళల పాత్ర కీలకమని, అలాగే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత కూడా మహిళలకు ఉందన్నారు. తమ ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్వాక్రా మహిళ సంఘ సభ్యులకు సూచించారు. రోడ్లపై చెత్తను వేయవద్దని, చెత్తను సేకరించే ఆటో ట్రాలీలోని వేయాలని, అందుకు సంబంధించి ప్రతి ఇంట్లో ఉన్న మహిళలు పూర్తి బాధ్యత వహించాలన్నారు. రోడ్లపై చెత్తను వేయడంతో దుర్వాసన చెంది వాటి ద్వారా దోమలు వృద్ధి చెంది, చిన్నారులకు, వృద్ధులకు డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 28 వార్డులలో డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని మీ ద్వారా సంఘంలో ఉన్న ప్రతి సభ్యులకు అవగాహన కల్పించాలని మహిళ సంఘ సభ్యులను కోరారు. మున్సిపాలిటీ తరపున సేకరించే చెత్త ఆటో ట్రాలీలలో మహిళలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారుచేసి మొక్కలకు ఉపయోగిస్తారని, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం జరుగుతుందని మహిళ సంఘ సభ్యులకు తెలిపారు. మనం మారడంతో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని, తద్వారా మున్సిపాలిటీ స్వచ్ఛ గా ఉంటుందని అన్నారు. అనంతరం కమిషనర్ వెంకట్రామ్, స్థానిక మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణతో కలిసి అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అంగన్ వాడి లో చేరిన చిన్నారులు, గర్భిణీలకు ప్రభుత్వం అందించే పోషకాలను క్రమం తప్పకుండా అందేలా కృషి చేయాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి శ్రీనివాస్, టిపిఓ కాజా, మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, డ్వాక్రా మహిళ సంఘ సభ్యులు సంధ్య, సరిత, సరస్వతి, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెఎంసిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన కమిషనర్ శరత్ చంద్ర




గండిపేట్ మేజర్ న్యూస్( జూన్ 17) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ లో మంగళవారం కౌన్సిల్ హాల్ యందు కమిషనర్ బి. శరత్ చంద్ర, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు 100 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణ, నూతన రేషన్ కార్డుల పరిశీలన, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ తో పాటు ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పాత్రల జారి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, కోర్టు కేసులు, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ ల తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాదన, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన వీధి దీపాల ఏర్పాటు తోపాటు మరమత్తులు. వన మహోత్సవం నందు గల లక్ష్యం ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, ఆర్థిక సంవత్సరం 2025-26 లో లక్ష్యల పై వివిధ శాఖల అధికారులు, బిల్ కలెక్టర్ జవాన్ల తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలోమేనేజర్ ఇ .మంజులత , మేనేజర్ టి. పర్వతాలు , డి ఇ ఇ. జి. యాదయ్య , వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసుర్లు, బిల్ కలెక్టర్లు, డీఈవో లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్ పిలు, మరియు శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను అంగన్వాడిల్లో చేర్పించండి : సిడిపిఓ శాంతి రేఖ



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 17) రెండేళ్లు దాటిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని వారికి పూర్వ ప్రాథమిక విద్యను బోధించనున్నట్లు సిడిపిఓ ఎల్, శాంతి రేఖ చెప్పారు. అమ్మ మాట,అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ హాజరై మాట్లాడుతూ. పిల్లల మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు, అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఆమె సూచించారు. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్చి పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని వద్దుఅని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం అంగన్వాడీ స్కూల్ ద్వారా చిన్నారులకు అందించే పూర్వప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అంగన్వాడీ కేంద్రాలలో ఇంగ్లీష్ మీడియం ఎల్కేజీ, యూకేజీ , పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని వాటిని ఉపయోగించి మీ పిల్లలకు అంగన్వాడీ టీచర్లు ఇంగ్లీష్ మీడియం విద్యను బోధించనున్నట్లు సిడిపిఓ చెప్పారు. నూతనంగా అంగన్వాడి కేంద్రాలలో పేర్లు నమోదు అయిన పిల్లలకు వారి తల్లుల సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు . ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ డ్రెస్ లను అంగన్వాడీ పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జి అనిత, అంగన్వాడీ టీచర్ పి పద్మ, టి పద్మ ,అంగన్వాడి సహాయకురాలు వరమ్మ లక్ష్మమ్మ, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న సాహితి పద్మప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ప్రముఖ నాట్య గురువు జ్యోతి రెడ్డి శిష్యురాలు కూచిపూడి కళాకారిణి సాహితి పద్మ ప్రియ కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన జ్యోతి కళాక్షేత్రం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఐఆర్ఎస్ జనరల్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్) డైరెక్టర్ ఆనంద్ రాజేశ్వర్ బైవార్ ఐఆర్ఎస్, ప్రొఫెసర్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (సెంట్రల్) ఆర్వి రెడ్డి ఐఆర్ఎస్ ప్రొఫెసర్ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (ఇన్వెస్టిగేషన్)రాజ్ గోపాల్ శర్మ, మానస, బాబు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాహితి పద్మ ప్రియ, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతూ .. చిన్నతనం నుంచే కూచిపూడి డ్యాన్స్ పై మక్కువతో 6 సంవత్సరాల వయసులోనే నృత్యాన్ని ప్రారంభించి అరంగేట్రం ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు. సభకు ముందు సాహితి పద్మ ప్రియ ప్రదర్శించిన పలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో క్యాన్సర్ సర్వైవర్స్ వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్యాన్సర్‌ను జయించిన వారి స్ఫూర్తిని, ధైర్యాన్ని సత్కరిస్తూ మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ జూన్ నెలను ' క్యాన్సర్ సర్వైవర్స్ మంత్' గా ఘనంగా నిర్వహించింది. "సెలబ్రేటింగ్ ది సూపర్ హీరోస్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో క్యాన్సర్ విజేతలు,వారి సంరక్షకులు, వైద్య నిపుణులు, మరియు ఆసుపత్రి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మితాలీ అగర్వాల్ (తెలంగాణ నేషనల్ ప్రైడ్, బ్యూటీ ఐకాన్ %-% మిసెస్ ఇండియా తెలంగాణ క్రౌన్ విజేత 2025)సుమంతి చూరుకంటి (క్యాన్సర్ ఫైటర్,గృహిణి) హాజరయ్యారు. వారి వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ,క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తినిచ్చే ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ వైద్య నిపుణులు క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక విధానాలపై విలువైన సమాచారాన్ని అందించారు. డాక్టర్ ప్రవీణ్, క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే సవాళ్లను వివరిస్తూ, రోగులకు సంపూర్ణ ల సమగ్ర చికిత్సా విధానం ఎంత ముఖ్యమో చెప్పారు. డాక్టర్ ప్రశాంత్, రేడియేషన్ ఆంకాలజిస్ట్,చిన్నపిల్ల ల కోసం సరికొత్త రేడియేషన్ పద్ధతుల పురోగతులను వివరించారు. ఈ పద్ధతులు చికిత్స సమయంలో మరియు తర్వాత వారి జీవన నాణ్యతను ఎలా మెరుగుపరుస్తాయో తెలిపారు. డాక్టర్ రవి చందర్, సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్,మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జరీల ప్రయోజనాలను వివరించారు.

# హైదరాబాద్ నుండి ఆఫ్రికాకు నేరుగా విమాన సేవలు








శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17) : ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ హైదరాబాద్ నుంచి అడ్డిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలు ప్రారంభించడముతో గ్లోబల్ కనెక్టివిటీ మరింత బలపడింది

హైదరాబాద్, 17 జూన్ 2025: జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ హైదరాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి ఆఫ్రికా ఖండానికి నేరుగా విమాన సేవలు ప్రారంభిస్తూ, దేశీయ అంతర్జాతీయ విమాన సేవల విస్తరణలో మరో కీలక ఘట్టాన్ని ప్రారంభించింది. అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న మెట్రో విమానాశ్రయాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలుస్తుండగా, ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాలోని బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు నేరుగా ప్రారంభమైన ఈ సర్వీసు, 2025 జూన్ 17న ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గెయిల్ సీనియర్ అధికారులతో పాటు, ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

ఈ సేవలను ఆఫ్రికాలో అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన విమానయాన సంస్థ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఇది హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వాణిజ్యం, పర్యాటకం మరియు ప్రజల మధ్య సంబంధాల కేంద్రంగా మారుస్తుంది. దక్షిణ భారతదేశం మరియు ఆఫ్రికా ఖండం మధ్య కీలకమైన గాలి మార్గంగా ఈ నూతన రూట్ వ్యవహరిస్తోంది.

విమాన నం. మార్గం బయలుదేరు సమయం (స్థానిక కాలమానం)రాక సమయం (స్థానిక కాలమానం) కార్యకలాప దినాలు

ఈటి-682 అడ్డిస్ అబాబా ? హైదరాబాద్ 16:30 01:00 (తరువాతి రోజు) సోమ, బుధ, శుక్ర

ఈటి-683 హైదరాబాద్ ? అడ్డిస్ అబాబా 02:00 05:55 (తరువాతి రోజు) మంగళ, గురు, శని

ప్రతి వారం మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసు సుమారు 6 గంటల 25 నిమిషాల ప్రయాణాన్ని సులభంగా అందించనుంది.

అడ్డిస్ అబాబా %-% ఇథియోపియా రాజధాని %-% ఆఫ్రికాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రంగా, అలాగే సాంస్కృతిక, చరిత్రపరమైన కేంద్రంగా గుర్తింపు పొందుతోంది. ఈ నేరుగా కనెక్షన్ ద్వారా వ్యాపార, విహార మరియు వైద్య పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది. ఇది భారత్-ఆఫ్రికా దేశాల మధ్య వాణిజ్యం మరియు పెట్టుబడులకు మార్గదర్శకంగా నిలవనుంది.

భారతదేశం వైద్య పర్యాటనలో గ్లోబల్ హబ్‌గా నిలుస్తోంది. ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా, రువాండా, జాంబియా, కేమరూన్ మరియు కెన్యా వంటి దేశాల నుండి అనేక మంది రోగులు అత్యాధునిక వైద్యం కోసం భారతదేశానికి వస్తున్నారు. కార్డియాలజీ, ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్ మరియు ఫెర్టిలిటీ తదితర రంగాలలో ఉన్న నిపుణుల సేవలు, తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్సలు, మరియు ఆంగ్ల భాష మాట్లాడే వైద్య బృందాలు భారత వైద్య రంగాన్ని విశ్వసనీయంగా మారుస్తున్నాయి. ఈ నూతన విమాన సర్వీసుతో వైద్య ప్రయాణాల వ్యవస్థ మరింత వేగవంతం అవుతుంది. వ్యాపార ప్రయాణికుల కొరకు ఇది ఆఫ్రికా ఖండంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వేగవంతమైన చేరువను కల్పిస్తుంది. పర్యాటకుల కొరకు ఇది ఇథియోపియా లోని విశేషమైన వారసత్వం, ప్రకృతి వైభవం మరియు సంస్కృతిని అన్వేషించేందుకు అద్భుతమైన అవకాశం.

ఈ సందర్భంలో గెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ %ర% సీఈఓ శ్రీ ప్రదీప్ పనిక్కర్ మాట్లాడుతూ..."ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల సేవలను హైదరాబాద్‌కు స్వాగతించడం మాకు గర్వకారణం. అడ్డిస్ అబాబాతో నేరుగా కొత్త మార్గాన్ని ప్రారంభించడం ద్వారా, హైదరాబాద్‌ను మరిన్ని అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలుపుతున్న మా కట్టుబాటును ఇది వెల్లడిస్తోంది. ఆఫ్రికా ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్. ఈ నూతన సేవ ద్వారానే వ్యాపారం, పర్యాటకం మరియు సాంస్కృతిక పరస్పర సంబంధాలు బలపడతాయి," అని పేర్కొన్నారు.

అడ్డిస్ అబాబా విమానాశ్రయం హైదరాబాద్ నుండి ప్రపంచంలోని 125కు పైగా అంతర్జాతీయ గమ్యస్థానాలకు కనెక్టివిటీ కల్పిస్తోంది. ఇది మార్గమధ్య కేంద్రంగా, అలాగే కార్గో గేట్‌వేగా కూడా కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. తమ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, అంతర్జాతీయ విమాన రూట్లను విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. సమగ్రంగా నిర్మితమైన ఆర్జీఐఏ టెర్మినల్ దక్షిణాసియా, మిడిల్ ఈస్ట్ మరియు యూరప్ మధ్య ప్రధాన హబ్‌గా పురోగమిస్తోంది. ఈ అభివృద్ధి ఆర్జీఐఏను గ్లోబల్ ప్రయాణికుల కొరకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా నిలపడానికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహం ఉంటే ఉన్నతంగా రాణిస్తారు

## శంషాబాద్ మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17) : శంషాబాద్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ విధ్యార్థులకు పుస్తకాలు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు పౌర సమాజం నుంచి ప్రత్యేక ప్రోత్సాహం వుంటే ఉన్నతంగా రాణిస్తారు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఐఏఎస్ ఐపీఎస్ లాంటి ఉన్నత స్థాయి చదువులు చదివి మన గ్రామానికి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతి సంపాదించి వారి తల్లిదండ్రులు గర్వించదగ్గ పౌరులుగా ఎదగుతారని ఈ సందర్భంగా చెన్నం అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి తదితర నాయకులు గ్రామ ప్రజలు విధ్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యతిరేకులకు గద్దర్ అవార్డులు ఖండిస్తున్నాం

## మాజీ ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 17) : తెలంగాణ యాసను, భాషను తెలంగాణ స్థితి గతులను, ఎలుగెత్తి చాటిన గద్దర్ అవార్డులను తెలంగాణ వ్యతిరేకులకు ఇవ్వడం ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం (14 జూన్2025) నాడు గద్దర్ అవార్డులు ఇవ్వడం గద్దర్ని నిరంతరం ప్రజలు జ్ఞాపకం ఉంచుకోవడం కోసం చేసిన ప్రయత్నం మంచిదై అయినప్పటికీ గద్దర్ తన జీవితం మొత్తం పేద ప్రజల కోసం ప్రజల చైతన్యం కోసం దొంగలకు వ్యతిరేకంగా, దోపిడీదారులకు వ్యతిరేకంగా, అన్యాయాపరులకు వ్యతిరేకంగా, అణిచివేత దారులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల చైతన్యం కోసం పనిచేసిన గద్దర్ అవార్డులను నేడు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక్కరంటే ఒక్కరు తెలంగాణ నటులు లేకుండా ఎవరైతే ఇంతకాలం తెలంగాణను దోచుకున్నారు అని మనం తెలంగాణ తెచ్చుకున్నామో సీనిరంగంలో తెలంగాణ వారిని ఎదగకుండా అణచివేసిన ఆంధ్ర నటులైన దొంగలకు రౌడీలకు స్మగ్లర్లకు కూని కూర్ల పాత్రలు ధరించిన వారికి ఎలా గద్దర్ అవార్డులు ఇస్తారని ప్రశ్నిస్తున్నాను అంతెందుకు ముఖ్యమంత్రి , మంత్రివర్గ సహచరుల సమక్షంలోనే ముఖ్యమంత్రి అనుమతితో చట్ట వ్యతిరేకమైన డైలాగులు చెప్పడం ప్రజలకు మనం ఏం మెసేజ్ ఇవ్వదలచుకున్నామొ చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఉంది అని డిమాండ్ చేస్తామన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ దీన్ని ఖండించాల్సినటువంటి అవసరం ఉందన్నారు.

# వందరోజుల కార్యచరణ ప్రణాళిక 14వ రోజు

## రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి




బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 16): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా ప్రతి కాలనీలో సమస్య లేకుండా పరిష్కరించాలని మీర్ పేట్ కమిషనర్ అన్నారు. నిరంతర ప్రక్రియలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగళవారం 22వ డివిజన్ విజయ హోమ్స్ ప్రాంతాలలో వర్షాకాలం ప్రారంభమైనందున రోడ్లపై వర్షం నీరు నిలవకుండా యు జి డ్రైనేజ్ ల నుండి స్టీల్ గల్ఫర్ మిషన్ ద్వారా తొలగించామని తెలిపారు. అదేవిధంగా ప్రతి డివిజన్లో గల బస్తీ దావఖానలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యమే మహాభాగ్యమని కొనియాడారు. తడి చెత్త,పొడి చెత్త వేరువేరు సేకరణ స్వేచ్ఛ ఆటోలకు అందజేయాలన్నారు. కాలనీలో కాలనీవాసులకు అవగాహన రావడానికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కమిషనర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ మేనేజర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఎం నరసింహ, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఈ రాము, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ కె.లక్ష్మయ్య, వార్డ్ అధికారులు, పార్శిద్య జవాన్ రంజిత్, జీవన్, మహిళా రిసోర్స్ పర్సన్లు స్వయం సహాయక బృందం, కార్పొరేషన్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ ఘాతానికి గురైన పాడిగేదె మృతి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 17) విద్యుత్ ఘాతానికి గురైన పాడిగేదె మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. సోమవారం రాత్రి ఈదురు గాలులకు విద్యుత్ వైర్ పొలంలో తెగిపడిపోయింది. విద్యుత్ వైర్ తెగిపడి ప్రమాదకారంగా ఉందని గ్రామస్తులు విద్యుత్ సిబ్బందికి తెలిపిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతు ఆవేధన వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన జూకంటి బుచ్చయ్య పాడిగేదె పొలంలో మేత మేస్తుండగా తెగిపడిన విద్యుత్ వైర్ తగిని షాక్‌కు గురై మృతి చెందింది. విద్యుత్ శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని రైతు వేడుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆలయాలకు రక్షణ లేదా

▶▶ వీరాంజనేయ స్వామి దేవాలయ స్థలం కబ్జాపై బీజేపీ నాయకుల ఆగ్రహం ▶▶ దేవాలయ స్థలాన్ని కబ్జా చేసిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలి ▶▶ మున్సిపల్ కమిషనర్, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు









జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 17):కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయకు రక్షణ కరువైందని జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్, బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్ ప్రాంతంలో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయ స్థలాన్ని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కబ్జా చేశారని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం దేవాలయ స్థలాన్ని కబ్జా చేసిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డికి జల్ పల్లి బిజెపి అధ్యక్షులు మనోజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు మనోజ్ మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ ప్రాంతంలో దశాబ్దాల కాలం నుండి పురాతన వీరాంజనేయ స్వామి దేవాలయం ఉందన్నారు. ఆ దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నేత కబ్జా చేసి, అక్కడ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. హిందువుల విశ్వాసానికి ప్రతీకైనా ఆంజనేయ స్వామి దేవాలయ స్థలాన్ని కాంగ్రెస్ నాయకుల కబ్జా చేయడం దుర్మార్గపు కుట్రని అన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయ భూమి ఆక్రమణ కాదని, ఇది హిందూ ధర్మంపై దాడి అని అన్నారు. హిందూ దేవాలయాలను కబ్జా చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల దేవాలయాలపై దాడులు, కబ్జాలు అత్యంత దారుణమని అన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని కబ్జా చేయడమే కాక అక్కడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం అత్యంత దారుణం,ఆధర్మమని అన్నారు. ఆంజనేయ స్వామి దేవాలయ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, దేవాలయ స్థలాన్ని కాపాడాలని కోరారు. అలా కాని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాల్లగూడ రామకృష్ణారెడ్డి, మహేశ్వరం మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్, రంగారెడ్డి జిల్లా దిశా బోర్డు మెంబర్ అంబోజి శ్రీనివాస్ యాదవ్, జల్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు శాంత్ కుమార్, సంతోష్, నాగార్జున, శ్రీకాంత్, బోడ హరికృష్ణ, రాజేందర్, శివ, అరవింద్, ప్రవీణ్ గౌడ్, సతీష్ నంద, పవన్, బిట్టు, లక్ష్మీనారాయణ, కిరణ్ రాజ్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసాతో రైతన్నలకు ధీమా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా




(ఆమనగల్లు, మేజర్ న్యూస్, జూన్ 17) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు రైతు భరోసాతో రైతన్నలకు ధీమా కల్పించిందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాట గీత అన్నారు. మంగళవారం శ్రీశైలం, హైదరాబాద్, జాతీయ రహదారి పై రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఆమె పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలలోని ఇచ్చిన ప్రతి హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తూ... ప్రతి పక్ష పార్టీల అబద్ధపు, దుష్ప్రచారాలను తిప్పి కొడుతూ, నిబద్ధతతో పని చేస్తూ.. ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ప్రభుత్వం తమదే నన్నారు. ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్రైతు ఋణ మాఫీ, రైతు బంధు, మహాలక్ష్మి పథకం ద్వారా ఫ్రీ బస్సు, సన్న వడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, దాదాపు 60 వేల పై చిలుకు ఉద్యోగాలు భర్తీ, ఆరోగ్య శ్రీ , రేషన్ షాపుల్లో సన్న బియ్యం, గ్యాస్ సబ్సిడి ఇందిరమ్మ ఇళ్లు, త్వరలో నిరుద్యోగులకు ఇవ్వబోతున్న రాజీవ్ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు నిర్విరామంగా కృషి చేస్తూ నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, కల్వకుర్తి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాబుద్దీన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్ , మాజీ ఎంపిటిసి చెన్నారెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, ఖాదర్, జంగారెడ్డిపల్లి ఖాదర్, మేడిగడ్డ రవీందర్, మాజీ సర్పంచ్ నరసింహ, పోలేపల్లి ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, మల్లేష్ నాయక్, కొప్పు సుదర్శన్ అ లీం , ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, జంతుక అశోక్, కండే సాయి, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, మాలేపల్లి మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి : అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 17) వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న చెప్పారు. ఆమనగల్లు మునిసిపాలిటీ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటి , ప్లాంటేషన్, పబ్లిక్ టాయిలెట్స్ సందర్శన, ట్రేడ్ లైసెన్స్ నోటీసులు, అమృత్ 2.0 కింద చేపట్టబోయే ప్లాంటేషన్ స్థల పరిశీలన, అప్డేట్ కానీ ప్రాపర్టీలను భువన్ ఆప్ లో అప్డేట్ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు కమిషనర్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న మునిసిపాలిటీ సందర్శించి నేడు చేపట్టన కార్యక్రమాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు.






మునిసిపాలిటీ అభివృద్ధికి ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శంకర్, మెడికల్ ఆఫీసర్ మంజులా దేవి, సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, మున్సిపాలిటీ టీపీఓ వరప్రసాద్, ఏఈ శ్రీనివాస్, ఇంచార్జ్ మేనేజర్ సత్యనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య మున్సిపాలిటీ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 17): అల్మాస్ గూడ గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ముందు సిసి రోడ్ పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ముందు వేస్తున్న సిసి రోడ్లు ను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వచ్చేది వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్డు వేసి ప్రమాణాల్లో నాణ్యత ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా మున్సిపల్ ఎ ఈ, డి ఈ, కమిషనర్ లతో మాట్లాడి ఇంకా రెండు మీటర్లు పెంచాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి వేయిస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు. బి ఆర్ ఆర్ ఎంక్లేవ్ నుంచి ఐ మాత టెంపుల్ వరకు రోడ్డు మరమ్మతులు, ప్యాచెస్ ఈ బోనాల పండుగ వరకు కంప్లీట్ కావాలని కోరడం జరిగింది. కార్పొరేషన్ అధికారులు సానుకూలంగా స్పందించి అప్పటివరకు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వదేశి వస్తువులను వాడాలి

–వివేకానంద కళాశాలలో స్వదేశి వస్తువుల వినియోగంపై అవగాహన




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 17) ప్రతి ఒక్కరు స్వదేశి వస్తువులను వాడాలని వివేకాందన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో స్వదేశి జాగరణమంచ్ ఆధ్వర్యంలో స్వదేశి వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు మన నిత్య జీవితంలో స్వదేశి వస్తువులను వాడాలని సూచించారు. చిరు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. స్వదేశి జాగరణ్ మంచ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఈశ్వర్ మాట్లాడుతూ...విద్యార్థులు స్వదేశీ పరిజ్ఞానంతో నూతన అవిష్కరణలు చేయాలని సూచించారు. మన దేశ సంపదను కొల్లగొడుతున్న ఆమెజన్, ఫ్లిప్‌కార్ట్, బ్లింక్ కిట్‌లను, చైనా వస్తువులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## కడ్తాల్ సమీపంలో బైక్ ఢీకొని ఫాంహౌజ్ వాచ్‌మెన్ మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 17): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని ఓ ఫాంహౌజ్‌లో గత 15రోజులుగా పనిచేస్తున్న వరంగల్ జిల్లాకు చెందిన వాచ్‌మెన్ వడ్డేపల్లి శ్రీనివాస్, తన భార్య ఉమతో కలిసి ఈనెల 16న సాయంత్రం కడ్తాల్‌కు కూరగాయల నిమిత్తం వచ్చి తిరిగి పామ్‌హౌజ్‌కు వెళ్తుండగా మండల కేంద్రం సమీపంలోని రాఘవేంద్ర హోటల్ సమీపంలో హైద్రాబాద్ వైపు వెళ్తున్న బైక్ ఢీకొట్టడంతో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలైనట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. క్షతగాత్రుడైన శ్రీనివాస్‌ను వెంటనే 108 అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన అక్కడి వైద్యులు వాచ్‌మెన్ శ్రీనివాస్ అప్పటికే మృతిచెందినట్లు తెలిపారని సి.ఐ వెల్లడించారు. ఈ మేరకు మృతుడి భార్య వడ్డేపల్లి ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.ప్రమాదానికి కారణమైన బైక్ డ్రైవర్‌ను అరెస్ట్‌చేసి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సి.ఐ వివరించారు.